Regd No. $\frac{\text{H. 40}}{\text{M, ౨౦౧౩}}$

విడిప్రతి కణా ౧

మాగ్రంథాలు
ఉచ్చల విషాదము
వెల ౭ అణాలు.
గయోపాఖ్యానము
వెల ౨ అణాలు
గోలకొండ పత్రికాలయం.

గోలకొండ పత్రిక

103014

హిందువుల
పండుగలు
కొలది ప్రతులే
మిగిలినవి.
మరల అచ్చుకాదు.
వెల రూ. ౧ మాత్రమే.
గోలకొండ పత్రికాలయం

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౮ ● హైదరాబాదు దక్కన్ శా. శ. ౧౮౬౫ స్వభాను ఆషాఢ బ॥ ౧౩ (౨౯-౭-౧౯౪౩) గురువారము ● సంచిక ౨౮

ముసోలినీ రాజీనామానిచ్చినాడు

విక్టర్ ఇమాన్యూల్ ఇటలీరాజు సర్వాధికారం స్వీకరించినాడు

ఇటలీ బ్రిటిషుమిత్రమండలికి లొంగిపోవునని ఒక అనుమానము

ఈసారియుద్ధచర్యలనుగూర్చిన సమాచారము అన్నిటికంటెను ముందు చెప్పదగిన ఒకవిశేషమున్నది. అదేమనగా ఇంతవరకు ఇటలీప్రభుత్వపు పెద్దనగు, ప్రధానమంత్రిగనుండిన ముసోలినిగారు అధికారములనువదలుకొనినారు. ఇటలీరాజగు విక్టర్ ఇమాన్యుయల్ గారు ఇటలీదేశపు సేనలన్నిటి నాయకత్వమును స్వీకరించి ముసోలినిగారిస్థానమున బడాగ్లియోగారిని నియోగించినారు. ఈబడాగ్లియో ఎటువంటివారో కొంత తెలిసికొనుట ముఖ్యము.

ఇటలీలో ఫాసిస్టుపద్ధతి ప్రారంభమునుండి బడాగ్లియో ముసోలినిగారికి ప్రతికూలుడేనట. బడాగ్లియో విక్టర్ ఇమాన్యుయల్ గారికి గట్టిమిత్రుడై వారి రాజరికమును ఇటలీలో స్థాపించవలెననుకుతూహలము గలిగియుండినట్టివారు ౧౯౨౨ అక్టోబరు నెలలో ముసోలిని రోంనగరమును పట్టుకొనుటకు పోయినపుడు ఈబడాగ్లియో రాజుగారితో తనకు అయిదు బటాలియనులసేనను ఇచ్చినచో తాను ఈఫాసిస్టుమూకను తరిమివేసెదమని చెప్పెనట. బడాగ్లియో కొంతకాలము బ్రెజిలులో ఇటలీయొక్క అంబాసెడర్ గానుండిరి. తర్వాత ౧౯౨౯నుండి ౧౯౩౩వరకు లిబియాకు గవర్నరుగనుండిరి. అబిసీనియాపై యుద్ధములో డీబోనోగారి నాయకత్వమున ఇటాలియసేనలపురోగమనము మందముగనుండుటవల్ల ౧౯౩౫ నవంబరులో బడాగ్లియో ఆసేనలఅధిపతిగ నియుక్తుడయ్యెను. ఆతర్వాత మూడునెలలలోనే బడాగ్లియో అబిసీనియా ప్రధాననగరమును పట్టుకొనెను. అందుకై ఆయన అబిసీనియాకు వైస్రాయిగ నియుక్తుడయ్యెను. ౧౯౩౬లో ఆయన అతని రాజీనామానిచ్చి రోంనగరమును చేరుకొనెను. ౧౯౪౦ జూను ౧౦వతేదిన జర్మనీపక్షమున ఇటలీచేరి యుద్ధము ప్రారంభించెను. అపుడు ముసోలినిగారు బడాగ్లియోను ఇటాలియసేనలకెల్ల ప్రధాననాయకునిగ జేసిరి. అబిసీనియాయుద్ధము తర్వాతనుండి బడాగ్లియో ఫాసిస్టుపార్టీ సభ్యుడుగా కూడ నుండెను. జర్మనీచే ఫ్రాన్సు ఓడింపబడిన తర్వాత ఫ్రాన్సుతో యుద్ధవిరమణమునకై షరతులను చెప్పుటకు ఇటలీపక్షమున నియుక్తమైన సమితిలో బడాగ్లియో ఉండెను. తర్వాత అయిదునెలలకు గ్రీసుయుద్ధములో ఇటాలియసేనలు ఓడిపోవుచుండగా అల్బేనియాలో పోరాడుచున్న ఇటాలియసేనలకు బడాగ్లియోను నాయకునిగ పంపిరి. వారు ౧౯౪౦ నవంబరు ౨౬ తేదిన తిరానాకు చేరుకొనిరి. కాని ఒకవారముతర్వాత బడాగ్లియోగారి కోరికమీదనే వారిని చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫు అను ఉద్యోగమునుండి విరమించుకొననిచ్చిరి. బడాగ్లియో ఇటలీకి తిరిగివచ్చి డిసెంబరు ౯తేదిన ముసోలినినుండి సెలవుపుచ్చుకొనెను. వారిద్దరిమధ్య ఏమిజరిగినది తెలియదుగాని ఆతడు గ్రీసుతో యుద్ధమునకు ఆక్షేపణ తెల్పినట్లును, ఆపైమాసములుకొన్ని ఉత్తరఆఫ్రికాలో ఇటాలియసేనలు పరాజయ పరంపరలకు పాలగుచుండగా బడాగ్లియోకును ముసోలినిగారికిని కలసిరాలేదని ఒక ప్రతీతి గలదు.

శ్రీ రాజా విక్టర్ ఇమాన్యుయల్ గారు [illegible] ఒక ప్రకటనలో ప్రతివారును తనవిధిని చేయవలసిన స్థానమునను, యుద్ధస్థానమునను సిద్ధముగ ఉండవలెననియు, ఎవడుగాని తనవిధిని తప్పుచో సహించుట లేదనియు, ఇటలీవారు తమపరాక్రమమువల్లను సేనలవల్లను ప్రజలందరి ఏకోన్ముఖమైన దృఢసంకల్పమువల్లను ఇదివరలో ఇటలీ [illegible] తోడ్పడిన సంప్రదాయములోనే మళ్ళీవిజయమార్గమును చూడవలెనని యు చెప్పిరి.

బడాగ్లియోగారు రేడియోద్వారా ప్రజలందరికిని గావించిన ఒకప్రకటనలో యుద్ధము సాగుచున్నదనియు, ఇటలీరాష్ట్రములపై [illegible] జరుగుటవల్ల ఇటలీకు ఘనమైనపని యున్నదనియు, ఇపుడు ఇటాలియనులందరును రాజుగారి ఆజ్ఞకు విధేయులైయుండవలెననియు, సాధారణముగా జరిగెడి దానిని ఆటంకపరచ యత్నించువానిని, ప్రజాశాంతికిభంగము కలిగించువానిని దాక్షిణ్యములేకుండ శిక్షించుటయగుననియు చెప్పబడినది.

ముసోలిని రాజీనామా హిట్లరుతో ముసోలిని ఉత్తరఇటలీలో ఒకచోట సిసిలీయుద్ధమునుగూర్చియు రష్యాయుద్ధమును గూర్చియు మాట్లాడి ఏకాభిప్రాయము కుదిరినదని ప్రకటించబడిన ఒకవారం రోజులలో జరుగుటగమనించదగిన అంశము. అంటే రాజీనామావ్యవహారము హిట్లరుకు తెలిసియేయుండునని ఇందువల్ల అనుమానము కలుగుచున్నది. ఈ రాజీనామానుగురించి వ్యాఖ్యానములుచేసినవారలు ఏమియు నిర్ధారణచేయుటలేదు. ఇటలీలో ఫాసిస్టుపార్టీయందు ప్రజలకు విశ్వాసముపోయినదనియు అందుచే యిట్లుజరిగెననియు ఒకఅనుమానము. బ్రిటిషుమిత్రమండలిసేనల దండయాత్రలముందు ఇటలీ వారు లొంగిపోవుటయే మేలని తలచుచుండుట చేయింతకాలము జర్మనీతో చేరి యుద్ధమునడిపించిన ముసోలినిగారి ఆధిపత్యమున అట్లుజరుగుట బాగుండదని భావించి ముసోలిని రాజీనామానిచ్చెనని ఒక వ్యాఖ్యానము. అందులో కొద్దిరోజులలో ఇటలీ బ్రిటిషమిత్రమండలివారికి లొంగిపోయినట్లు వినవచ్చునని ఒకరనినారు. ముసోలినీమనస్సు చెడిపోయినందువల్ల [illegible] రాజీనామానిచ్చినట్లు ఒకరు సూచించినారు. ఇటలీ [illegible] బ్రిటిషు[illegible]కి లొంగేపక్షములో జర్మనుసైనికాధికారియగు ఫీల్డుమార్షల్ కెస్సెల్ రింగ్ గారును, జర్మను అంబాసెడరుఅగు మాకెన్సన్ గారును రోంనగరంలో బడాగ్లియోతో రాయబారము జరుపుచున్నారను వార్తను [illegible] రచేస్తున్నట్లు? కాబట్టి ఇపుడిప్పుడే ఏమీచెప్పలేము. ముందుజరిగెడిదానిని చూచినగాని ఏమియు తెలియజాలదు.

జూలై ౨౬తేదిన బి.బి.సి. వారి బ్రాడ్ కాస్టులో ఇటాలియనులు ఎల్లప్పుడును లండనునుండి రేడియోలో [illegible] ప్రతిరాత్రియు [illegible] వినవలెననియు, అప్పుడప్పుడు చాలముఖ్యవార్తలు వినిపించబడుననియు చెప్పబడినది.

సిసిలీయుద్ధము

ఈ సిసిలీలో యుద్ధము సంతృప్తికరముగా [illegible]. ఇక్కడ బ్రిటిషుమిత్రమండలిసేనలు ఇటాలియనుసేనలను జర్మనుసేనలను ఈశాన్యముఖముగా యట్నా ప్రదేశములోనికి తరుముకొనిపోవుచున్నవి. జర్మనుపక్షమువారు క్రొత్తరక్షణస్థానములను ఏర్పాటుచేసికొనుచున్నారు. ఈ క్రొత్తరక్షణాస్థానాలశ్రేణి [illegible] పోవుచున్నది. జర్మనుపక్షసేనలు కాటేనియా మైదానములోని పర్వతములలో [illegible] ఉత్తరపుగట్టునున్నవి. జర్మనుపక్ష సేనాముఖము ఉత్తరసముద్రతీరమున [illegible] వ్యాపించియున్నది. [illegible] ప్రేలుడుమందులు [illegible] యున్నవి. [illegible] జర్మనుల సేనాముఖము [illegible] వెనుకనున్నది.

[illegible] అమెరికనుసేనలు జూలై ౨౨తేదిన త్రపానిరేవును, పాలెర్మోకుతూర్పున టర్మినిఅను ఓడరేవును, సిసిలీలోకెల్ల పెద్దవిమాన భూమికల పెట్రాలియను ఆక్రమించినవి. ఈపడమటిభాగములో జర్మనుపక్షమువారి ప్రతిఘటన పూర్తిగా పరాజితమైనది. అయితే సిసిలీ ఈశాన్యప్రకోణములో జర్మనుపక్షమువారునిలచి పోరాటముచేసెటట్లు విమానాలలోనుండి పరీక్షించినవారికి తోచినదట. అమెరికావారిసేనలు పాలెర్మోకు ౩౦మైళ్ళతూర్పున ఉత్తరసముద్రతీరపురోడ్డును భేదించినవి. ఈ రోడ్డుమీదుగా పరాజితములైన ఇటాలియ, జర్మనీయ సేనలు సిసిలీఈశాన్యదిశలో క్రొత్తగా ఏర్పరచుకొనబడినరక్షణాశ్రేణులకు చేర్చబడుచున్నవి.


సిసిలీమధ్యరంగములో కనడావారిసేనలు వేగముగా ముందుకుపోవుచున్నవి.

తూర్పున బ్రిటిషువారి సేనలు కాటేనియాను దక్షిణమున ప్రవేశమార్గములను వినాశము చేసికొనుచున్నవి.

ఇంతవరకును బ్రిటిషు, అమెరికను, కనడియను సేనలచే ౬౦వేలమంది ఖైదీలుగా పట్టుకొనబడినారు.

బ్రిటిషుయుద్ధనౌకలు జూలై ౨౧తేదిరాత్రికాటేనియాకు ఉత్తరమున టావోర్మినాహార్బరుపై ఫిరంగులదెబ్బలను వర్షించినవి. జూలై ౨౪తేదిన బ్రిటిషుమిత్రమండలివారినౌకలు అగస్టాకుఉత్తరమునసిసిలీ తూర్పుసముద్రతీరముపైకి బ్రహ్మాండముగా దెబ్బలనుకొట్టినవి. అందుచే రెండు ఈబోటులు చెడిపోయినవి.

బ్రిటిషుమిత్రమండలివారివిమానముల దెబ్బలచే దక్షిణఇటలీలో రైలుబాటలు చాలావరకు నాశనమైనందువల్ల జర్మనుపక్షము వారిసేనలను సిసిలీనుండి వెనుకకు త్రిప్పికొని ఇటలీలోకి పోవుటకు ఇపుడు చిక్కేర్పడినది. సిసిలీలో ఒక్కవిమానాశ్రయమైనను ఇపుడు జర్మను పక్షమువారికి మిగులకుండపోయినది. ఇదిఇప్పటిస్థితి బ్రిటిషుపక్షమువారు నౌకలతో సేనలను యుద్ధసామగ్రులను ఇంకను సిసిలీకి తెచ్చిచేర్చుచున్నారు. జూలై ౨౪తేదిన ౬౦నౌకలలో [illegible] సముద్రశాఖలో చేరవేయబడినవి. ఇవిగాక [illegible] వాణిజ్యనౌకలతో జిబ్రాల్టరుకు కూడ కొన్నిచేర్చబడినవి.



గోలకొండ పత్రిక

స్వభాను సం॥ర ఆషాఢ బ॥ ౧౩ గురువారము

వడ్డీ వ్యాపారము

వడ్డీ వ్యాపారములో కుసువలు, భోగ్యాలు, నాగులు, బానిసతనము కూడా చేరియున్నవి. వడ్డీక్రింది కే యావజ్జీవము చాకిరీ చేసే కొందరు ఈ హైదరాబాదు రాష్ట్రములోనుం డునది వినుచుందుము. ఆడపాపలలో, సేవకులలో ఇట్టివారు కానరాగలరు. బ్రిటిషిండియాలో వడ్డీనినిరోధించు శాసనాలు ఏర్పడెను. మన హైదరాబాదు లోకూడా అధిక వడ్డీ నిరోధకమైనది. అప్పుగా ఇచ్చిన మూలధనమంత వడ్డీ పెరిగినప్పుడు ఇక వడ్డీ పెరుగుట ఆగిపోవును. ఇటీవల కొన్ని శాసనాలను ప్రత్యేకముగా ప్రజలను ఋణబాధ నుండి రక్షించుటకై ప్రభుత్వమువారు చేసిరి. భగేలా శాసనము మూలాన కూలీలు, శ్రమజీవులు, బహు బాధల నుండి విముక్తులగుదురు. కాని అది సరిగా ప్రచారములో రావలెను. ధరల నిరోధము బిందబిగింపులతో మోసపో అంత నాజూకుగా దొంగ మార్కెట్లు (Black markets) వృద్ధియు వచ్చెను. అదేవిధముగా ప్రతి శాసనానికి తప్పుడుతోవలువేస్తే బాగుంటుంది అని స్వార్థులు తమ ప్రజ్ఞాబలాన్ని ఉపయోగించి ఆలోచింతురు. ఋణ పరిష్కార శాసనము వచ్చినతర్వాత బహు ప్రాంతాలలో చాలా రైతుల ఋణాలు పరిష్కారమగుచువచ్చెను. పరిష్కార సంఘములవద్దకు వెళ్లి పరిష్కారము చేయించుకొనుటకు మారుగా అనేకులు (అప్పిచ్చినవారు తీసుకొన్నవారు) పరస్పరము సమాధానపడి తమవివాదాల పరిష్కరించుకొన్నారు. భూపరాక్రాంత నిరోధక శాసనమూలమున చాలా బీదరైతులు నిస్పాలము కాకుండా నిల్పద్రొక్కుకొనిరి. హైదరాబాదు రాష్ట్రములో ప్రజల అప్పు తక్కువయ్యుటకు మించినదని వివిధ వర్గాలవారి యంచనా నుండి స్పష్టమైనది. ఇందు మూడవ భాగము వరకు పరిష్కరమే యుండునని తలప వచ్చును.

ఈవిధముగా ఉపయుక్తమగు శాసనములున్నను ఒక శాసనము మాత్రము ముఖ్యముగా కావలసియున్నదని మే మభిప్రాయ పడుచున్నాము. హైదరాబాదు నగరములలో నేమి యితర ప్రాంతాలలోనేమి చిల్లర అప్పులమూలముననే బీదవారు చాలా చెడిపోవుచున్నారు. పన్నెండు రూపాయల అప్పును ఒకడు తీసుకొన్నట్లయిన ... రూపాయికి దినానికి ఒకపైసా వసూలుచేస్తే వారుకొందరున్నారు. అనగా ప్రతి దినము అప్పు తీసుకొన్నవాడు రెండు కాలలవడ్డీ ముందుచెల్లించి బయటికిపోవలసియుండును. అట్టివాడు ౧౨ రూ॥ మూలమును చెల్లించనంతవరకు అప్పిచ్చినవాడు తీసుకొనడు. ... వడ్డీకూడా శాశ్వతం! ఇంతకంటె ఘోర పరిస్థితి ప్రపంచమందుండునా? ఇట్టివడ్డీలు నానారూపాలు దాల్చియున్నవి. ప్రభుత్వమువారు కమిషన్ ద్వారా విచారించినచో ఇట్టికథ లెన్నెన్నొ వినవలసి వచ్చునో యేమో. వడ్డీ సరిగా రానినాడు అప్పిచ్చినవాడు కట్టెనో కత్తినో జళిపించుచూ ఇంటికడ ప్రత్యక్షమౌచున్నాను. ఇదొక విధపద్ధతి. ఇది విశేషముగా నగరాలలో పట్టణములలో వ్యాప్తిలో నున్నది.

ఇక గ్రామాలలోని దోపిడి మరొక పద్ధతిగా నుండును. దానిపేరు నాగులు. బీదరైతులకు ఇండ్లలో తిండికే నిలువ యుండదు. ఇక వారు విత్తనానికని ప్రత్యేకించి యుంతురా? విత్తనంకాలము రాగానే గ్రామందొరలను సాహుకార్లను కాళ్ల పట్టుకొని నాగులకు ధాన్యాలను తీసుకొందురు. సాధారణముగా ఒకటికొకటిన్నర నాగులు ఏర్పాటగును. ఆనాగులను పంటకోతలై కళ్లమైనవెంటనే చెల్లించవలెను. అనగా ఒక పల్లా ధాన్యంతీసుకొంటే ఒకటిన్నర పల్లా నాల్గునెలలకు కొలిచి చెల్లించుకోవలెను. అనగా సంవత్సరానికి నూటికెంత వడ్డీ యగునో గణిత శాస్త్రజ్ఞులే వేసుకొనవలసియుండును. బ్యాంకులలో వడ్డీని యీ నాగులను నగరాలలో దినంవడ్డీలను చూచినతర్వాత విద్యావంతులు వీటి తారతమ్యమును గమనింతురు గాక.

భగేలా శాసనం అయినందున మా అంటరానిజాతికి మోక్షం కలుగుతుందని సికింద్రాబాదులోని బి. యస్. వెంకటరావుగారు అను డిప్రెస్డుక్లాసుల నాయకులు అనిరట. కాని వారి చుట్టుపట్లలోనే వారి సికింద్రాబాదులోనే ప్రక్క హైదరాబాదులోనే వారి డిప్రెస్డు జాతులలోనే దినం పైసా వడ్డి యిచ్చేవారి సంఖ్య అత్యధికంగా ఉందని వారు గ్రహించినారా? గ్రహించియుంటే దానికేమిచేసినారు. భగేలా శాసనం కాకున్నా సరే పైసాబాధనుండి వారు తమ స్వీయ వర్గాన్ని రక్షించితే చాలాబాగుంటుంది. దీనికై ప్రభుత్వమువారు ప్రత్యేక శాసనం చేయవలెను. ౧౦౦ రూ॥ లోపల వడ్డీకిచ్చిన బాకీలు చెల్లవు. అని శాసించిన బాగుండును. నాగులు చెల్లవు అనియు శాసించవలెను. చెల్లవంటే నగదిచ్చినట్లు అదేధాన్యం నాగులు లెక్కచేసి వ్రాయించుకొంటారేమో? ౧౦౦ కి లోపలి బాకీచెల్లదందురుకదా! అట్లైతే బీదరైతులు గతేమికావలెను. ప్రతిగ్రామంలో సహకార సొసైటీల ద్వారా అట్టివారికై ధాన్యపు బేంకులను స్థాపించవలెను.

ఇటీవలనే యంగ్ అను ఇంగ్లీషువారు భారతదేశములో వడ్డీనే పూర్తిగా రద్దుచేయవలెననియు అది కానంతవరకు బీదలెవ్వరున్నూ ముందుపడరనియు అభిప్రాయమిచ్చిరి. కాని ఇది ప్రపంచ సమస్య. ఒక భారత దేశానికి మాత్రమే యెట్లు సాధ్యమగును అని వారే మరల శంకించినారు. అదినిజమే. అది చాలా దూరసమస్య. ఇప్పటికీమన రాష్ట్రం హద్దువరకు బీదలను భయంకరముగ ... వ్యాపారము నుండి ప్రభుత్వమువారు ... చాలా యవసరము.

బట్టలవర్తకుల కోరిక నిరాకరణము

బట్టలవర్తకులు తమవద్దనుండే బట్టల స్టాకులను అమ్మివేయుటకు బట్టల కంట్రోలు ఆజ్ఞలో నిచ్చిన గడువుకంటె ఎక్కువగడువు కావలెనని కోరగా ఇండియా ప్రభుత్వమువారు దానిని నిరాకరించినారు.

సీతారాంబాగ్ కళాశాల.

హైద్రాబాదు నగరములోని సీతారాంబాగ్‌లో సంస్కృత కళాశాల అనేక సంవత్సరములనుండి సాగుచున్నది. గత సంవత్సరం ౫౦ మందివరకు విద్యనేర్చిరి. ఈ సంవత్సరం ౭౦ మంది బాలురకు పైగా కళాశాలలో చేరినారు. అందరికినీ భోజనం ఉచితమే. విద్యకు 'ఫీసు' లేదు. వసతికి బాడుగ లేదు. ఇంకా ౬౫మందికి చోటులేదని నిరాకరించిరనియు తెలియవచ్చినది. విద్వాన్, శిరోమణి, మున్నగు ప్రాచ్య విద్యాబిరుదులు కల పరీక్షల కిందు విద్యార్థులను సిద్ధము చేయుచున్నారు. ఇట్టి పాఠశాల కెంత వ్యయమగునో ఊహింపుడు. చదువుచెప్పువారు పండిత ప్రకాండులు. సాహిత్య వ్యాకరణ మీమాంస వేదాంతాదులందు ప్రత్యేకముగా బోధించుచున్నారు. కాలేజీలలో తెలుగు ప్రొఫెసర్లకుకూడా మనరాష్ట్రములో ౧౨౦౦యా॥ నెల జీత మిచ్చుచున్నారు. సంస్కృత ప్రొఫెసర్లు సాధారణముగా ఏమ్మేలుగా నుందురు. వారిలో కొందరు ఈసీతారాం కళాశాలలోని శాస్త్రపారీణులంతటి పండితమానులు కారు. అయినా జీతాలకు కొదువయుండునా? మరియిచ్చట? ప్రతిపండితునికి ౩౦ రూకలు నెలకు దొరకటలేదు!

ప్రభుత్వమువారు అరబీ సంస్కృత పాఠశాలలకు కలిపి కొన్ని వేలు ప్రతి సంవత్సరము దానం చేయుచున్నారు. అందు సంస్కృతాన్ని విడదీసి దాని కెంత ఇచ్చుచున్నారంటే చెప్పుకొదగిన మొత్తము కానరాదు. ఈసంస్కృత కళాశాలకు ప్రభుత్వమువారు విరివిగా వేలకొలదిగా సహాయము చేయవలెను. సీతారాం కళాశాలవారును అభ్యర్థించవలెను. అని సూచించుచున్నాము

హత్యాప్రయత్నం

అడిగేనాథుడు లేకపోయెను

(గోపాలపేట సంస్థానము)

(ఓ.వి.)

౧౫ మేహారేవరునాడు హమక్రాదరీఫ అను స్కూల్ మాస్టర్ పాఠశాలకుపోవుచుండగా తోవ బయట ఒకవ్యక్తి ఖడ్గహస్తుడై వెంబడించి, కొట్టబోవు సమయమున, మాస్టరు వెనుదిరిగి చూచినారు. ఇద్దరికినీ సంఘర్షణ జరిగెను. మాస్టర్ నిరాయుధుడు కాన ఏమియు చేయజాలకపోయినాడు. తుదకు ఆమొండిగాడు కత్తిచే బిగవ్రాలది రెండు వ్రేళ్లు ముఖముపైవేసినాడు, ఆదెబ్బలచే ముక్కుపై ... వక్కలైపోయినవి. రక్తము ప్రవహించినది. మొండిగాడు పలాయనము చిత్తగించినాడు. మాస్టర్ ... తన దురవస్థను చూచినాడు. నాటను పోలీసుస్టేషనులో తెలుపుమనెను. మళ్లీ ... పోలీసు స్టేషనుకు వచ్చుసరికి వస్త్రములన్ని రక్తసిక్తములాయెను. అప్పట్లో మాస్టరుగారికి పోలీసుస్టేషనులో రెండు కుర్చీలు ఒక బల్లమాత్రమే దర్శనమిచ్చినవి. చేయునదేమియులేక అచ్చటనే పడిపోయినారు. రక్తము ప్రవహిస్తూనే యుండెను. అర్ధగంట అలాగుజరిగినది. అప్పుడు ఒక పోలీసుమాత్రము దర్శనమిచ్చెను. ... కాగితము తెమ్మన్నాని పోలీసు సంజ్ఞ చేసినారు. ఇదిగ్రహించలేని యాపోలీసు ... లేనిట్లు ... గున్నాడు. తుదకు మాస్టరుగారు ... ముక్తం బస్సుస్టాండు ... వచ్చి పడిపోయినారు. ప్రజలు గుంపులుగాగూడి చూస్తూయుండినారు. ఇంతలో బస్సు రానేవచ్చినది. మాస్టారిని బస్సులో యెక్కి వనపర్తి వైద్యాలయానికి వచ్చెను. చావో బ్రతుకో యింకా తేలలేదు.

నిజాం రాష్ట్రాంధ్ర సారస్వత పరిషత్తు

పాఠ్యప్రణాళిక

(గునకాలై ౧౫ఆరతేనాడు జరిగిన కార్యనిర్వాహకవర్గసభలో పాఠ్యప్రణాళికను సిద్ధపరచుటకు యేర్పరచిన ఉపసమితివారి చిత్తుప్రణాళిక కొన్నిమార్పులతో అంగీకరింపబడినది.

రాష్ట్రీయులలో ఆంధ్రభాషావ్యాప్తి, విజ్ఞాన ప్రచారము కలుగుటకుగాను నిజాం రాష్ట్రాంధ్ర సారస్వతపరిషత్తువారు ఈక్రిందిపరీక్షలను జరిపి యోగ్యతాపత్రముల నిత్తురు.

(అ) ప్రవేశ పరీక్ష (ఆ) మాధ్యమిక పరీక్ష (ఇ) ఉన్నత పరీక్ష.

ప్రస్తుతము ప్రవేశపరీక్ష ఫిబ్రవరి నెలలో, జరుపబడును సరియైన తేదీలు ముందు తెలుప బడును.

పరీక్షలుజరుపుటకు ఈక్రింది కేంద్రములు నిర్ణయింపబడినవి. ఇవిగాక అవసరానుసారముగ ఇట్టి పరిషత్తువారు వేరుకేంద్రములను గూడ నెలకొల్ప గలరు.

హైదరాబాదు, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, మహబూబునగరం, కరీంనగరము, మెదకు, నిజామాబాదు, నిర్మల్, గద్వాల్ కొల్లాపురం, పాల్వంచ, వనపర్తి, మంథెన, సూర్యాపేట.

రాష్ట్రీయులలో ప్రశస్తితో ఉత్తీర్ణులయిన మొదటివారికి పదిరూపాయలు ౧౫గను, రెండవ వారికి పదిరూపాయలు ... అభ్యర్థినులలో మొదటివారికి పదిరూపాయలు ..., అభ్యర్థినులలో మొదటివారికి పదిరూపాయలు ... బహుమానముగ నొసగబడును.

పరీక్షావిషయములు. పాఠ్య గ్రంథములు ఈ క్రింద సూచింపబడియున్నవి.

సాహిత్యము

భారతీయుధ సం॥ ప్రకాశకులు—ప్రకాశకాయ కోటయ్య-భారత పబ్లిషింగుహౌస్ తెనాలి—క్రింద టీకంవాక్యరమిడి కునరాష్ట్రములో ౭ భారమునకు పరిశీలియ గ్రంథముగా నున్నది.

కం-వీరేశలింగముగారి సంగ్రహ వ్యాకరణము ఛందోభాగమువదలి) కట్టాఅచ్చ ముద్రాలయము సన్సు రాజమండ్రి.

చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి మహాపురుషులజీవితము మొదటిభాగము—

ఇతిహాసము

డి-అప్పారావుగారి భారతదేశ చరిత్ర గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి, ప్రభుత్వో సురవరం ప్రతాపరెడ్డిగారి నిజాంరాష్ట్రపరిపాలన.

లోకజ్ఞానము

స్థానిక పత్రికలలో ప్రకటితమయిందు సారస్వత రాజకీయ, ఆర్థిక, సామాజికవిషయముల గూర్చిన పరిజ్ఞానము.

ఇతిహాసములో రెండేసిగంటలు ... రెండు ప్రశ్నపత్రములును, సాహిత్యము లోకజ్ఞానము లో మూడేసిగంటలు ... రెండు ప్రశ్నపత్రములు ఉండును.

పరీక్షకు ప్రవేశరుసుం పావలా ఒక్కరూపాయ పైకము వరఖాస్తు ఫారముతోసహా పరిషత్తువారికి గనపుపరిదిలోగా చేరవలెను— దరఖాస్తు ఫారము హాలీ ౦-౨-౦ పంపినచో పరిషత్తువారు పంపెదరు.

విశ్వవిద్యాలయము పరీక్షలలో ఉత్తీర్ణులు. ప్రత్యేక సంస్కృతాంధ్రపరీక్షలలో ఉత్తీర్ణులు కానివారు ఈపరీక్షకు అర్హులు—

ప్రత్యేకావసరములనుబట్టి, యితర అభ్యర్థులకు అనుమతి నొసగుటకు పరిషత్తువారికి అధికారముండును—

గమనిక — ఈపరిషత్తు సంబంధ వ్యవహారము లన్నియు పరిషత్తుకార్యదర్శి గోలకొండపత్రికా లయము అని విలాసముతో జరుగగలవు—

సేరీలని భూములలాగ చూచుట

తహసీల్దారు చర్యలు

(స్వవి.) శంకరంపేట, ౧౩-౧౧-౫౨ఫ.
మా గ్రామము పాపన్నపేట సంస్థానమునకు చెందినయట్టి శంకరంపేటయను గ్రామము. ప్రస్తుత మీయ్యది సంస్థానము "కోర్టుఆఫువార్డ్సు" పర్యవేక్షణలో కలదు. స్టేటులోని సారవంతమైన భూములు సేరీభూములుగా నియమించబడినవి. ఈభూములు తరతరములనుండి రైతుభుక్తములో కలవు. ఇట్టి భూములవిషయమున రైతులకును స్టేటువారికిని తగాదా ఏర్పడినది. ప్రస్తుతము 'కోర్టు' సాహెబ్‌గారి వద్ద కార్యాయి (విచారణ) జరుగుచున్నది. ఇట్లుండ స్టేటు తహసీల్‌దారుగారు ఈగ్రామమునకుదౌరా వచ్చి ౧౧ తేదిన సేరీరైతులనందరిని పిలిపించి ఈభూములను ఒక్క సంవత్సరముగడువు కౌలుపై తీసుకొనుటకుకోరిరి. అందుపై రైతులు యీ భూముల విషయమున విచారణ జరుగుచున్నది. పరిష్కారమగువరకు, మేము కౌలు పద్ధతిన తీసికొనజాలమని ప్రత్యుత్తరమివ్వగా, అట్టియెడ హంగామా చేయుదుమని రైతులను బెదరించిచెప్పిరి. హంగామా అయినను సరియేకాని మాదితుదిపరిష్కారమగువరకు, ఏదియు చేయజాలమని మనవిచేసుకొని రైతులు వెడలిపోయిరి. ఆతర్వాత పెంటనెయిట్టినామములు పేలంపినారు. అవసరమున్నవారు రావలయునని గ్రామమున దండోరాకొట్టించిరి. ఎవ్వరును వేలమునకు రాలేదు. తుమ్మలరామయ్యఅను సేరీరైతునుపట్టుకరావలయునని ౨-౩మందిని పోలీసుపటేలును పంపెను. ఆశ్లోకమునను తహసీల్‌దారుగారి సన్నిధిలో ప్రవేశపెట్టిరి. ఇంతలో ఈవిషయము గ్రామమునవ్యాప్తినొంద కొందరు రైతులు ప్రజలు అచ్చటికి చేరిరి ఇంతలోనే తహసీల్‌దారుగారు తుమ్మలరామయ్యను, యిద్దరుచప్రాసీలచే పట్టింపించి ఖుబూలియతుపైన సంతకముచేయించుకొన ప్రయత్నించెను. తుమ్మలరామయ్య వదలించుకొని లోనినుండి బయటికిపోగా వాకిటనున్న చప్రాసి దర్వాజాను పెట్టబోవ దర్వాజనడ్డమున్న రామయ్య తమ్ములు చప్రాసిని త్రోసుకొనిపోయి రామయ్యను బయటికిలాగుకొనివచ్చిరి. బయటనున్న జనసమూహమున రామయ్యచేరెను. తహసీల్ దారుగారు దుర్భాషలాడుచు పోలీసుదఫేదారునురప్పించి రామయ్యను తనవద్దకు పట్టుక రావలయునని ఆజ్ఞయిచ్చెను. దఫేదారు మౌనమువహించెను, పోలీసుపటేలుకుచప్రాసీలను, రామయ్యచెవులుపట్టిపట్టుకరావలయుననియు, లేకున్న బర్ తరఫు మొహత్తల్ చేయుదుమనియు బెదరించుచు గట్టిగఅరచెను. వారు ఆజ్ఞ చేయప్రయత్నించిరి. అచ్చటనేయున్న దఫేదారు యిద్దరిని వేరుపరచి, రైతులను బలవంత పరచుట యుక్తముకాదు. క్రమవ్యవహారము చేసుకొనుమని తహసీల్ దారుతో చెప్పి రైతులను, రామయ్యను తమతమయిండ్లకు పంపెను.

చిల్లర కరువు ✓

ఓరుగల్లుజిల్లాలోవుండే ఘనపురం అనే గ్రామము చుట్టువుండే పల్లెలలో నాట్లు సమయం కనుక రైతులు, చిల్లరవిషయంలో చాలాయిబ్బంది జరుగుతూవున్నది. వరంగల్ ఖజానాలోలేవు అని మాకు చెప్పినారు. సర్కారువారు మాకు వరంగల్ ఖజానాలో దొరికే ఏర్పాటు చేయగలరని కోరుతూవున్నాము. ఇదిగాకను పట్టణాలలోవుండే వ్యాపారస్థులు కొన్నివందలరూపాయిల నోటులు చిల్లరనిల్వపెట్టుకొని నోటులపైనకూడా లాభాలు కావాలని అంటూవున్నారని తెలుస్తూవున్నది. కావున దీనినిగురించి సర్కారువారు తక్షణశ్రద్ధ చేసి తొందరగా యిప్పించేటట్లయితే ప్రజలకు చాలాసౌకర్యంగా వుంటుంది

చింతకుంట్ల రంగారెడ్డి
ఘనపురంపట్టీసంఘ కార్యదర్శి.

భువనగిరి

విష్ణుయాగసామ్రాజ్య పట్టాభిషేకమహోత్సవమునందు మిత్రమండలివారి ఉత్సాహము అనే ఒక విచిత్రయాగమును చేయుచున్నారు. ఈకరువుకాలములో ఈయాగమేమిటి, ఇదిసంమందికిం టే యొక్కువమందికూడి భోజనం చేయరాదను ఇటీవలి శాసనమునకు విరుద్ధముకాగలదు. యాగకర్తలు భోక్తలు శిక్షకు పాత్రులు కావచ్చును.

నిజాంరాష్ట్ర శ్రీవైష్ణవసంఘ ద్వితీయ వార్షికోత్సవము

ఈమాసేవను ౩౧,౨౮, ౨౯ తేదులలో సికింద్రాబాదులో జింఖానాహాలులో వైభవముగా శ్రీమాన్ సి. రంగాచార్యులు ఎం.ఏ.,ఎల్.ఎల్.బి.గారి అధ్యక్షతలోజరుగును. శ్రీమాన్ — ధర్మశాస్త్రాచార్యవిద్వాన్ కాందూరు శేషారామాచార్యులుగారు రామానుజవిజయధ్వజరోహణ మొనరింతురు. ప్రతిరోజు సాయంకాలము ౫౹గం. లనుండి కార్యక్రమముజరుగగలదు ఈ మూడు రోజులలోను "శ్రీరామాయణ ధర్మములు" "గీతాధర్మము" 'అర్చావతారవైభవము' 'ఆచార్యప్రాభవము' సుదర్శనసాంచజన్య ఊర్ధ్వపుండ్రప్రభావము' 'విశిష్టాద్వైత ప్రాశస్త్యము' 'వర్ణాశ్రమధర్మోత్పత్తిక్రమము' అనువిషయములు ఉపన్యాసాలేగాక, గానకాలక్షేపములుకూడ జరుగును. సభలకు వచ్చుపరగ్రామవాస్తవ్యులకు నివాసభోజనసౌకర్యము లేర్పాటుచేయబడును. అట్టివారలు సికింద్రాబాదు ఇమాంబావిడిరంగనాథాలయమునకు చేరవలెను. స్త్రీలకు సభలో ప్రత్యేకస్థలము. ... ...

రామానుజకూటము హైదరాబాదులో ప్రాతవారధివద్ద జియాగూడెంలో కలదు. ౨౦సంవత్సరములనుండు కంపలి ... రి స్వాధీనములోనుండెను. కాని, వారు అమితరోగుదువలన మున్నూరుకాపుల స్వాధీనపరచిరి. అప్పటినుండి ప్రతిసంవత్సరము ఉత్సవముజరుపుచుండెడివారు. రానురాను ఈనాటివారికి అట్టిఉత్సవములు రుచికరముగా నుండవయ్యె. రామానుజకూటమునకు కార్యకర్తలుగానున్నవారు ముఖ్యులగు శ్రీపతి రంగయ్య, గొమ్మల నారాయణస్వామి, గోల్యాల పెంటయ్యగార్లు మున్నగువారుండిరి. ఈ రామానుజకూటముయొక్క వృద్ధికిగాను, హైదరాబాదు ఉండబజారులోని ధనికులగుజన్నావారివద్ద మూడువేలరూపాయిలుతీసుకవచ్చి శ్రీపతిరంగయ్యగారివద్దనుంచిరి. యిప్పుడు వారుమరణించిరి. ఆట్టిరూపాయిలను ఉపయోగముకున తేవలసినదని గొమ్మలనారాయణస్వామి, వారిని తదితరకార్యకర్తలను విచారించుచున్నారు. కాని ఫలితము సున్నయని తెలియుచున్నది.

బలహీనమైన బిడ్డలకు
డాంగ్రే
బాలామృతము
పుష్టియున్నూ, బలమున్నూ,
ఆరోగ్యము నిచ్చును

"ఫోటోలు ఫోటోసామానులు"

మీఫిలిములు కడుగబడును, ప్రింటు జేయబడును, మరియు పెద్దసైజులో కూడా జేయబడును.
మేము మీకు ఫోటోలు అనేకవిధము లైన పోజులలో తీయగలము.
రేటునుంచి మొదలుకొని తీయుదుము.
ఇచ్చటనొక్కటియే కలదు.

"హోనగ్రాఫు స్టూడియో"

ఆబిదుబిల్డింగు హైదరాబాదు దక్షిణ
దయచేసి జాగ్రత
ఓరు, మంచి పనితనమునుబట్టి అనుకరించుట కలదుగనుక.

నపుంసక విరోధి
ఎ. పి. యాకుటి
నవయౌవనం, దీర్ఘాయుష్యం ...
ధాతుపుష్టికలిగిందును ... సంతానం ...
ఆనందము కలుగజేయు శక్తివర్ధకము. ఇల సీసా రు. 10/-
మదనమంజరీ ఫార్మసీ,
184, ... రోడ్, మద్రాసు
ఏజంటులు:— ...

ఉత్తమరకపు వాచీలు

విదేశములనుండి వాచీలు రాకపోయినను, చౌకగాయిస్తాము. 5సం॥ గ్యారంటీ క్రోమియం రిస్టువాచ్ రు.15/8 గోల్డెన్ 16/8 లేడీ సైజు రు18 గోల్డెన్ రు20, ... 10సం॥ గ్యారంటీ రు27, ఉత్తమ రు30. 10 ఆణాల ... ప్రత్యేకము. ... కలకత్తా క్లాక్ కంపెనీ (sec 563) 15/1 జాయ్‌మిత్‌స్ట్రీట్, కలకత్తా.
CALCUTTA CLOCK Co.
(Sec 563) 15/1, Joy Mitter St. Calcutta

జీ. రఘునాథ్ మల్
బ్యాంకరు
ఆబిద్ రోడు హైదరాబాదు - దక్కన్.
అన్నిరకముల బ్యాంకు వ్యవహారములు సరసమగు పద్ధతులలో జరుపబడును.
శాఖలు:—
జేమ్సుస్ట్రీటు సికింద్రాబాదు.
పత్తర్‌ఘట్టి హైదరాబాదు.

మలేరియా జాండు

భీతికొల్పు జబ్బును నిర్మూలముచేయుటకు
మలేరియామిక్చర్
ఉపయోగించుడు
దీనిని వాడుటచే శ్రీఘ్రకాలములో ఆరోగ్యం సమూలముగా నివారణయగును.
జాండుఫార్మసీ వర్క్సు
లిమిటెడు - బొంబాయి
నిజాంరాష్ట్రపు ఏజంట్లు
డి. జె. పారిఖ్ అండుకో — సికింద్రాబాదు (దక్కను)

౧౯౪౩ మాడల్ రేడియో

హిజ్ మాస్టర్సు వాయిస్
... వాల్వులు ది.
బ్యాండు స్ప్రెడులోస్తాయి వచ్చియున్నది. వేరే రేడియోలు కొనుటకు ముందు వీటిని చూడండి.
... వాల్వులది జి. ఇ. సెట్టు కూడాయున్నది.
రేడియో రిపేరింగుపని చాలా మంచి గా సమయముసకు చేసియివ్వబడును.

బి. జి. చిమల్లి

రేడియో డీలర్ ఆబిదురోడ్డు దగ్గర ...
బ్రాంచి:— గౌలిగూడచౌరస్తా, హైదరాబాదు — ద.

ఎల్లప్పుడు
"చార్మినార్"
బ్రాండుయొక్క రంగును
మరియు
ఫ్రెంచి పాలిషు
వాడుడి.

GENUINE
DOUBLE BOILED
SIMPLEX OIL MILLS CO.
BOMBAY
LINSEED OIL
40lbs Nett

Manufactured by:-
Simplex Oil and Paint Co.,
BOMBAY-4.
Sole Agent for:-
H-E-H-The Nizams Dominions
National Trading Agency
61, James Street, Secunderabad-Dn.

B.N.P Rei Phone No. 7152.

ఆయుర్వేదము

దేశములో ఔషధములు సంగ్రహించుటచాలా కష్టముగా యుండెను. ఎందుకనగా ధరలు ఔషధములు మరియు కొద్దిఖర్చుతో ఓషధులచే ఔషధముల తయారు చేయబడినవి సంగ్రహణము మామూలు పనికాదు నగరములోని వైద్యమహాశయులు హైదరాబాదు బయటి ఫార్మసీలనుండి ఔషధములు తెప్పించి రోగులకులం దిచ్చుచుండిరి. కానియిప్పుడు

వాసుదేవఆయుర్వేద ఫార్మసీ

స్థాపన అయినప్పటినుండి, చాలా విలువల ఔషధములు,భస్మములు ద్రావకములు,శర్బతులు మొదలగునవి సులభముగా సంగ్రహించబడును.

చిరునామా:—
వాసుదేవ ఆయుర్వేద
ఫార్మసీ, లిమిటెడ్
సాహూకార్ ఉస్మాన్, కారు ఆఫీసుమొదలు దురుగా హైదరాబాదు-దక్కన్.
Khan&sons)

పేజీలు 1168
వస్తుగుణప్రకాశిక
వెల 5-0-0

ఆయుర్వేదమూలికలు, శివముల, ... సంస్కృత, ఆంధ్ర, ఇంగ్లీషులలో మూలికలపేర్లును, తెలుగువచనము ... సమస్త ... రు. 5-0-0 ...

వీర్యస్తంభనరసాయనము

... 40 దినములు ...
డాక్టరు రత్నం అండుసన్సు మెడికల్ హాల్ 252- ...

పట్టీగ్రామ ఆంధ్రజన సంఘములు

నేను మననిజాం రాష్ట్రాంధ్రమునందు ఆంధ్రోద్యమము సర్వతోముఖముగ వికాసమునొందుచున్నందుకు మిక్కిలి సంతోషించవలసియున్నది. మొదట ఆంధ్రజన కేంద్ర సంఘముగా ఆంధ్రోద్యమ ప్రచార కార్యక్రమ మారంభింపబడి తరువాత ఆంధ్రమహాసభగా మారి దానిక్రింద స్థాయిసంఘ, కార్యకారిణీసంఘములు ఏర్పడి నియమావళులుగా విభజింపబడి దేశమునందభివృద్ధికరములగు ప్రయత్నములొనరించుటకు సాధనములుగా జిల్లాసంఘములు, తాలూకాసంఘములు ఉత్పత్తిచెంది వాని స్థాయిసంఘములతో ఆంధ్రోద్యమను కొనసాగించుచున్నవి. నిరుటి నుంచి పట్టణసంఘములు, పట్టీసంఘములు నెలకొల్పబడుచున్నవి. తుదకు గ్రామసంఘములాదిగా నేర్పడువరకు వచ్చినది. జిల్లాసంఘ తాలూకాసంఘములుగూడ ఆంధ్రమహాసభ నియమావళికను బంధముగ తమతమ నియమావళులను సిద్ధము చేసుకొని తమసంఘపతమున వ్యవహరించుచున్నవి. వీటన్నిటికి ప్రాథమిక సభ్యులు తమ పావులా చందాధనము నొసగుటతో ఇదివరకువలెనే ఆచనను మాన్పించి సంతృప్తి పుట్టి నొసగుచున్నారు. ఇప్పుడు శాఖోపశాఖలుగ సంఘములు చక్కగా దేశానుకూలములగు పనులను చేయగలుగుటకు మంచియవకాశము లేర్పడుచున్నవి.

ప్రశాంతముగానె యుదుదుదుకులలో బడక, కేయూపద్రవములకు గురిగాక, ఏవ్యానూతములకు సందీయక ప్రజలయొక్కయు, ప్రభుత్వముయొక్కయు విశ్వాసమునకు లోటురాకుండ వీటిని కొంతకాలమిట్లు నడిపించినయెడల నియ్యవి గ్రామములకు, గ్రామజనులకు విజ్ఞానప్రదములై, ప్రభుత్వము నకు చిరాలో చనకరములై ప్రజలకును ప్రభుత్వ సంబంధములను సమీపింపజేయుటకు పకరింపగలవని తోచును. ఇయ్యవి ప్రజలకు జాగ్రత, న్యాయహిత ధైర్యమును, అండదండలను గలిగింపబడుటకును, ప్రభుత్వమునకు ప్రజోపశీలిత అవసరములను, సక్రమపాలనా విషయవివేచనమును గ్రహింపబడుటకు నుతోడుపడగలవు. పట్టణనాగరికతకు వెనుకబడియున్న గ్రామముల పునరుద్ధరణకు, బూని ప్రభుత్వమువారు గ్రామపునర్నిర్మాణకార్యక్రమము సాగించుచున్నామని చెప్పి ఈ పరోక్షముయు జేయుచాలకున్న నీ యదనునవారికున్నమిన్నగ ఆంధ్రజన పట్టీ గ్రామసంఘముల స్థాపనలవల్ల గూడ గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమము యథావిధిగ సాగగలవు. గావున ఆంధ్రోద్యమకార్యకర్తలు సక్రమముగా నీ ప్రాథమిక సంస్థలయందు శ్రద్ధాళువులై యెడల సరియైన సర్వతో ముఖాభివృద్ధి వీనివలన కాగలవు.

ఆంధ్రోద్యమ కార్యకర్తలు పట్టీగ్రామసంఘములను ప్రాథమికసభ్యులను చేర్పించి వీనివలన రాబడుధనముతో పైసంఘములను పోషించుటకును, ఇప్పటికిని నూతనవియ మావళినను సరించి, తాలూకాసంఘ కార్యకర్తలను, ఆంధ్రమహాసభలోని సభ్యులను గెలిపించుటకై తమసమ్మతులనీయు ప్రతినిధి వర్గనిర్ణయమువరకును మాత్రమే యుపకరించుట కవసరమని తలంచుటచాలదు. దీనితో బాటుగ ప్రాంతీయపట్టీ, గ్రామసంఘములు ఆపట్టీలలోని గ్రామముల సుధారణకు కంకణబద్ధులు కావలెను. అప్పుడు ఈ గ్రామపట్టీసంఘముల విలువ చెప్పనలవిగాని అవసరతను ఊహింపును. ప్రజలు వీనియందు దండదండలతోపండిగా తమజీవితములను నడుపుకొను యాతురత జూపుదురు. ప్రభుత్వాధికారులు వీనివలన ప్రజలతో కలిగిన మెలకువను తెలుసుకొనగలిగి తమపాలనా విధానమును అనుకూలముగా త్రిప్పజూచెదరు.

ఇప్పుడు ఆంధ్రసంఘమునకుగాని పట్టీగ్రామసంఘస్థాపనలకుగాని సభ్యులను చేర్పించుటకు బూనినవారికి మిక్కిలి శ్రమప్రయాసలను బొందవలసి వచ్చుచున్నది. గ్రామములలో సంపాదనలకు తిరుగాడు సాలీనామా మాలుకేర్పరచుచున్న వారిలో ఆంధ్రోద్యమకర్తలు గూడ నొకరని ప్రజలు తలచియున్నందునను భీతజూపుచున్నారు. ఈ సంఘప్రవేశమువలన కలుగుకోలులను నాటిలోలకక్కించుటకుబోధనాశక్తి చాలకున్నది. ఇందువలనవిరివిగా సభ్యులు చేరక పట్టీ గ్రామసంఘములు పుష్టి కముగ నెలకొల్పబడలేకున్నవి. ఈ కొలది ప్రాథమికసభ్యులు, సంఘములు గూడ కొందరు ప్రాంతీయమహాసభల పలుకుబడి, పతనుదారుల స్వార్థయిచ్ఛలవలన వారియధికారదర్పముల వలన ఏర్పడుటదప్పవేరుగాదు. ఇదేవిధముగ ఇట్టి సంస్థలు ప్రాంతీయప్రాసు వ్యక్తుల ప్రాబల్యముతో కార్యకర్తలు [illegible] టానిర్మాణోద్యమముగా విరివిగా సభ్యులను చేర్పించు శక్తియుక్తులు కావలెను.

ఆంధ్రసంఘములు ప్రజలను హితకరములగు శ్రద్ధి ఆదరణ బొందతగిన హేతువులుగలిగి ఇంతో పటాడి ఆకర్షింపబడిన యెడల సరియైన పట్టీగ్రామసంఘ స్థాపనలను పేర్కొలని గ్రామ, మిక సభ్యుల ప్రవేశమును కాగలవు. ఈ సంఘములు ప్రజాజీవనమున బాధానివారణములై యుండగా, పనుల యందునొనర్చుతున్న యెడ్నెమ్మది సక్రమ ప్రభుత్వాధికారుల సుకోయుటకు గురిగాదగిన యుపప్రాంశ ప్రవర్తనలతో నిషేధాజ్ఞల పాలుగాకుండునట్లుండు

చిరజ్ఞులగు సమయజ్ఞులతో నెమ్మదిగా నడిపించవలెను. గ్రామములలో పలుకుబడి, అనుభవములు నుకలిగి దేశసేవలో యోపికతో మెలగుచున్న వ్యక్తులను తెలుసుకొని కార్యకర్తలుగా నిర్ణయము జేయు ప్రసక్తిని సభ్యులకు తెలియజెప్పి అట్టివారిని యాజకముతో నెమ్మదిగా నడిపించవలెను.

ఆంధ్రమహాసభ కేంద్రముగా చేయుకృషికంటె చేయగలిగియున్నచో పట్టీ, గ్రామ, ప్రాంతీయసంఘములకంటెను ఇన్నిక్కిలి పనియున్నది. గ్రామ పునర్నిర్మాణ కార్యమునా చర్చించుటయేగాక తమ గ్రామాదులలోని రైతులయొక్కయు కార్మికులయొక్కయు, వర్తకులయొక్కయు సేవల ఈ గ్రామాదుల అశేషజనముయొక్కయు దైనందినావశ్యములగు సమిష్టికార్యభారము వహించి తమ గ్రామములలోనే కొరతలేని పనుల నాచరింపబూనవలెను అప్పుడుగాని ప్రజలకు ఆంధ్రజనసంఘము లందాదరణాభిమానములు గలుగగలవు. అప్పుడు ఆంధ్రోద్యమవ్యాప్తికి కృషిజేయు కార్యకర్తలకు సరియైన చేయూతదొరకగలదు. పట్టీగ్రామసంఘములయొక్క కార్యప్రణాళికను గురించి నాకు తోచిన విషయములను మరియొకసారి తెలిపెదను.

(ఇట్లు) ఆయితరాజు జీడికంటి రామరావు.

వైస్రాయిగారి కార్యసమితి
సభ్యులందరిని భారతీయులను నియోగించుయత్నము

సర్ ఏ. రామస్వామి మొదలియారుగారు త్వరలో లండనునకు గనుక ఇండియాకు రానున్నారు. వారినిజ్జూరైగంటలేన లండనులో "న్యూస్ క్రానికల్" యొక్క ప్రతినిధికి ఇచ్చిన ప్రశ్నలకు రామస్వామి మొదలియారుగారు జవాబులనిచ్చుచు తాను సర్ తేజ్ బహదూర్ సప్రూ, డాక్టరు యం.ఆర్. జయకర్ పండిత హృదయనాధ కుంజ్రూగారలను కలిసి అమెరికను రాజకీయ నాయకులతోను, అమెరికను ప్రజలతోను తాను మాట్లాడియుండిన సంగతులను వారలకు తెలియజరచెదనని.

వైస్రాయిగారి కార్యసమితిలో అందరు సభ్యులను భారతీయులనేయుండునట్లు చేయుటకై అన్ని పక్షములవారలును సహాయము చేయవలసినదని తాను చెప్పగలననిరి. అటుజరిగినచో ఆ క్రొత్త మంత్రివర్గము రాజకీయ ఖైదీలనందరిని విడుదలచేయగలదనిరి.

చందా వివరాలు
సంవత్సరము చందా 6 రూపాయలు
ఆరు నెలలకు „ 3-10-0 „
బ్రిటిషిండియాలో సంవత్సరానికి 8 రూపాయలు
విడి పత్రిక 0-1-6
పాత పత్రిక వెల ప్రత్యేకము

గోలకొండపత్రిక
Golkonda Patrika

The only Popular Paper that reaches the masses in the Dominions
BEST MEDIUM — FOR — ADVERTISFMENT

Volu 18 — No24] Published on every Monday and Thursday Hyderabad Dn [29-7-1943

హైదరాబాదు రేడియో తెలుగుకార్యక్రమము

శనివారము 31వ మహర్రర్ 1352 ఫ. నాడు సాయంకాలము 7 గంటలనుండి హైదరాబాదురేడియో తెలుగుకార్యక్రమములో యుద్ధ వార్తలు, రికార్డుసంగీతం జరిగినతర్వాత (నిస్త్రీ విధానమునుగూర్చి— డాక్టర్ శ్రీ సోమేశ్వరరావు గారు ఉపన్యసింతురు. తర్వాత రికార్డుసంగీతం, ఏ-ఆర్-పి. ప్రసంగం జరుగును.

అమెరికను ఉపాధ్యక్షుని అధికారభ్రంశము

అధ్యక్షుడగు రూజ్వెల్టుగారిఆజ్ఞ

అమెరికాఅధ్యక్షుడగు రూజ్వెల్టుగారు ఉపాధ్యక్షుడగు వాలెస్ గారిని, కార్యదర్శియగు జెస్సీ జోన్సుగారిని విదేశీయార్థిక యుద్ధవ్యవహారముల విషయమైన అధికారబాధ్యతనుండి తొలగించినట్లు జులై 16వతేదిరాత్రి ఆజ్ఞనొసగినారు. ఈఅధికార భారమును వహించుటకు రూజ్వెల్టుగారు లియో క్రౌలీ గారిఆధిపత్యమున క్రొత్తశాఖనొకదానిని ఏర్పాటుచేసినారు. ఆర్థికయుద్ధసంఘముయొక్క అధిపతి గవాల్ సుగారును, పైనాన్సుకార్పొరేషను పునర్నిర్మాణముయొక్క సూపర్వైజరుగ జోన్సుగారును వర్తించినవిధమునకు రూజ్వెల్టుగారు తీవ్రముగాచీవాట్లుపెట్టి, ఆర్థిక యుద్ధసంఘమును రద్దుచేసి దానిపనులను, పునర్నిర్మాణపు పైనాన్సుకార్పొరేషనుయొక్క పనులతోసహా క్రొత్తశాఖకు అప్పగించు ఆజ్ఞచేసిరి.

కోటిరూపాయలతో నగరనిర్మాణము

యుద్ధశాఖవారి వ్యయము

"మదరాసు మెయిలు"పత్రికకు దానిక్రొత్తఢిల్లీ విలేఖరి ఈక్రిందితెలిపిన ఈక్రిందిసమాచారమును పంపించినాడు:—

ఇటీవల అనుభవములవల్ల యుద్ధశాఖవారు యుద్ధములోవిజయముపొందవలెనను ఆతురతతో మితిమీరివ్యయముచేయుచున్నట్లు కనపడినది. ఘాజియాబాదులో ఒకకోటిరూపాయలు ఖర్చుపెట్టి తాత్కాలికముగ ఒకనగరమును నిర్మించుటయెలపు ఒక ఉదాహరణము. యుద్ధశాఖవారివ్యయము హెచ్చుటకూడ చెలామణిలోనున్నడబ్బు మితిమీరి హెచ్చుటకు ఒకకారణమను విషయమును ఇక్కడ పరీక్షించుచున్నారు. ఈవిషయమును కేంద్రశాసనసభ యొక్క రాబోవుసమావేశములో ప్రస్తావనకు తేవచ్చును.

హిందూస్థాన్ టైమ్సు ముద్రాలయముపై చర్య

ఈజులై 1వతేదినాటి "హిందూస్థాన్"పత్రికలో 'బ్రిటను, యు బ్రిటిషుసామ్రాజ్యము' అనిప్రచురించిన సంపాదకీయవ్యాసమునుగురించి ఢిల్లీచీఫ్ కమిషనరుగారు, ఆహిందీపత్రికను ముద్రించు ముద్రాశాలయొక్క అధిపతియగు పండితదేవీ ప్రసాదుగారు పూర్వముకట్టియున్న రూ. 1000లను జప్తుచేసుకొని, మరి రూ. 2000ల ధరావత్తునుచెల్లించవలెనని కోరినారు.

(ఆం.ప్ర)

Printed and Published by G. Ramakrishna Reddy at the Golkonda Power Press, Hyderabad-Dn Editor S. Prathap Reddy, B.A., B.L.